క్లుప్తంగా

వార్డుకో పీహెచ్‌సీ ఏర్పాటు చేయిస్తా



వివేకానంద కాలనీలో ప్రచారం చేస్తున్న చొల్లేటి ప్రభాకర్

నల్లగొండ టౌన్ : తన గుర్తు కంప్యూటర్‌పై ఓటు వేసి గెలిపిస్తే నల్లగొండ పట్టణంలోని ప్రతి వార్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయిస్తానని నల్లగొండ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని వివేకానంద కాలనీ, రవీంద్రనగర్ కాలనీల్లో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు మద్యం, డబ్బు వంటి ప్రలోభాలకు గురికాకుండా పనిచేసే వ్యక్తులను గుర్తించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పాఠశాల సిబ్బంది, విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని కేశరాజుపల్లిలో గల ఆర్‌ఆర్ విద్యాక్షేత్ర పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఓటు హక్కు ప్రాముఖ్యతపై కేశరాజుపల్లి నుంచి కొత్తగూడెం వరకు ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ తమ ఓటు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నవీన్‌శర్మ, సెక్రటరీ ప్రసన్నకుమార్, ప్రిన్సి పాల్ రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

నాంపల్లి : మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. శుక్రవారం నాంపల్లి, గట్లమల్లేపల్లి, రేవల్లి, జమ్మిగడ్డ, చిట్టంపహాడ్, నేవృళ్లగూడెం, దామెర, నేరళ్లపల్లి గ్రామాల్లో సీపీఎం నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ సీపీఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, ఏర్పుల యాదయ్య, వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, రాజు, పల్లేటి వెంకటయ్య, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

'రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు'

నల్లగొండ టౌన్ : మాజీ ప్రజాప్రతినిధులకు పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడంపై పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బోదనం వెంకట్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి తమ ఐక్యవేదిక అండగా ఉండి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో శంకర్, మల్లికార్జున్‌గౌడ్, రాజు, అంజయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : ఇటీవల మృతిచెందిన మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దొనకొండ దుర్గయ్య కుటుంబాన్ని శుక్రవారం రాజీవ్‌స్మారక ట్రస్ట్ సభ్యులు పరామర్శించారు. అనంతరం రూ.15వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎం.ఏ.ఖయ్యూం, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, నాయకులు దొనకొండ కృష్ణ, సుక్క నర్సింహ, యాదయ్య, మార్క్, జనార్దన్, లక్ష్మయ్య, సాగర్, సుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు చేపడుతున్న మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ వేహ్‌జీనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల కారణంగా కొండమల్లేపల్లి, చందంపేట, నేరెడుగొమ్ము, చింతపల్లి, గుర్రంపోడు మండలాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మహ్మదాబాద్ సర్పంచ్ మల్లేపల్లి సునీత, ఆమె భర్త ప్రముఖ్‌రెడ్డిలు శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, ప్రేంచందర్‌రెడ్డి ఉన్నారు. తుంబాయితండాకు చెందిన పలు కుటుంబాలు ఎంపీపీ గుత్త ఉమాదేవి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జగన్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నెరవేరని తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష





తిప్పర్తి మండలంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేరలేదని నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిప్పర్తి మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత పేదల బతుకులు మారలేదు కానీ కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు సంపాదించుకున్నారన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో ఆ పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందాయి కానీ అర్హులకు అందలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటగా రైతు రుణమాఫీ చేస్తామన్నారు. సంక్రాంతి పండుగ వరకు డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుడతామన్నారు. నల్లగొండ నియోజకవర్గ అభివృద్ధే తన మొదటి ప్రాధాన్యత అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి మాట్లాడుతూ తాము డబ్బులకు అమ్ముడుపోయామని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు చేసే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓటమి భయంతోనే పసలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్, పీఏసీఎస్ చైర్మన్ పాశం సంపత్‌రెడ్డి, పాశం నరేష్‌రెడ్డి, రొట్టెల రమేష్, ముత్తినేని శ్యామ్, నాగేశ్వరరావు, వంటెపాక సుశీలపరశురాములు, జూకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి కృషి

రామగిరి(నల్లగొండ): న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో న్యాయవాదులతో కోమటిరెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి రఘుపతి, మాజీ అధ్యక్షుడు మేడ మోహన్‌రెడ్డి, అశోక్‌కుమార్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని గెలిపించాలి

నల్లగొండ టౌన్ : సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంటా సత్యనారాయణ, విశ్వనాథుల లెనిన్‌బాబు, ఎస్‌కె మదార్, ఎండీ యూసూఫ్, మేరెడ్డి విజయేందర్ రెడ్డి, తాళ్లగిరి, పుట్టం సుజాత, కౌసల్యానాయక్, హైమ, భవాని, నాగమ్మ, లింగమ్మ, అలివేలు, అండాలు, శైలజ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

నల్లగొండ రూరల్ : కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఏర్పుల శ్రవన్‌కుమార్ అన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ శుక్రవారం నల్లగొండ మండలంలోని కంచనపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రేగట్టె నాగరాజు గౌడ్, చిరుమర్తి వినయ్, వంగూరి మధు, శ్రీకాంత్, మల్లయ్య, అలివేలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం

- మునుగోడు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



నాంపల్లి : తుమ్మలపల్లిలో మాట్లాడుతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నాంపల్లి : కేసీఆర్‌తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని మునుగోడు నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాంపల్లి మండలంలోని గానుగుపల్లి, మహ్మదాపురం, గట్లమల్లేపల్లి, తుమ్మలపల్లి, రేవల్లి, మేళ్లవాయి, ఫకీర్‌పూర్, సుంకిశాల, బండాతిమ్మాపురం, ముష్టిపల్లి, రాజ్యాతండా గ్రామాల్లో పాల్వాయి స్రవంతితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కేసీఆర్ పథకాల ఫలాలు అందాయని అన్నారు. అధిక నిధులు కేటాయించి నియోజకవర్గంలోని ప్రాజెక్టులను పూర్తి చేస్తే బాధ్యత తనదే అన్నారు. మునుగోడును ఫ్లోరైడ్ నుంచి విముక్తి చేసిన ఘనత కేసీఆర్‌దే అని కొనియాడారు. నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యేవిధంగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కాటం నర్సింహ, బల్గూరి విష్ణు, శ్రీరాంరెడ్డి, నాగులవంచ శ్రీలత, చెన్నయ్య, అందుగుల కవితయాదయ్య, బాషిపాక రాములు, రవినాయక్, రాజమల్లు, సర్దార్, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి కేసీఆర్ నిరంతర కృషి

రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కేసీఆర్‌ను చూసి ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాంపల్లి మండలంలోని రాందాస్‌తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు కూసుకుంట్ల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, మెగావత్ రవినాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కూసుకుంట్ల అరుణ ప్రచారం



చండూరు : ప్రచారం చేస్తున్న కూసుకుంట్ల అరుణ

చండూరు : కారు గుర్తుపై ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రభాకర్‌రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ మున్సిపల్ పరిధిలోని అంగడిపేట గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, బూతరాజు దశరథ, బోయపల్లి అనంత్‌కుమార్, నకిరేకంటి లింగం, అన్నెపర్తి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

మర్రిగూడ : మండలంలోని సరంపేట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వర్కాల వెంకటేష్, లెంకలపల్లి, సరంపేట గ్రామాల ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజుగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. నక్క రవి, నక్క రమేష్, ఎడ్ల మల్లేష్, మోటం మల్లయ్య, గంటికంపు కృపయ్య తదితరులు పాల్గొన్నారు.

'మీకు తెలుసా.. ఇదీ భారతం' గ్రంథం ఆవిష్కరణ

శాలిగౌరారం: శాలిగౌరారంకు చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితుడు డాక్టర్ శేషభట్టర్ లక్ష్మణమూర్తి రచించిన 'మీకు తెలుసా..? ఇదీ భారతం..!-1' గ్రంథాన్ని గురువారం రాత్రి హైదరాబాద్‌లో సనాతన వాఙ్మయ ప్రచార సారథి భారతీయం సత్యవాణి ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ టీకే రాఘవన్, ముదిగొండ శివప్రసాద్, రేమెళ్ల అవధానులు, బీఎస్ శాస్త్రి, బీవీఎన్ సిద్ధాంతి, డాక్టర్ కూరెళ్ళ విఠాలాచార్య, గుండా వరదయ్య, చాడ రమేశ్‌రెడ్డి, హరేంద్రనాథ్, రంగాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

మార్పు కోసమే బరిలో ఉన్నా

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ నియోజకవర్గంలో మార్పు కోసమే ఎన్నికల బరిలో ఉన్నానని బీజేపీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని భాస్కర్ టాకీస్, 17వ వార్డు ఆర్జాలబావి, 9వ వార్డు వెంకటరమణ కాలనీల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు.

శ్రీనివాస్‌గౌడ్ సతీమణి ప్రచారం

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి మాదగాని విజయలక్ష్మి శుక్రవారం నల్లగొండ పట్టణంలోని 41, 42వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ జిల్లా కోశాధికారి కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, కూతురు విజయ, నేవర్సు నీరజ, భవాని, కవిత, సరిత, నవత, రాజేష్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు తోడు దొంగలు



మర్రిగూడ : బీజేపీలోకి ఆహ్వానిస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి

- మునుగోడు బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఇద్దరు తోడు దొంగలేనని బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి, లక్కారం, లింగారెడ్డిగూడెం, తాళ్లసింగారం, లింగోజిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజగోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు ఇక్కడి నుంచి ఎమ్మెల్యేలుగా ఉండి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. సొంత ప్రయోజనాల కోసమే ఎమ్మెల్యే పదవిని వాడుకుని, ఆస్తులను పెంచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు రెండు వేర్వేరు కాదని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు. తాను పుట్టిన గడ్డకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వస్తున్న తనను ఆదరించి గెలిపించాలని కోరారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికే ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశమిస్తే ఏలాంటి అభివృద్ధి చేయని బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. మునుగోడు వెనుకబాటుకు కారణమైన పార్టీలకు స్వస్తి పలికి డబుల్ ఇంజన్ సర్కార్ కోసం కృష్ణారెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, బీజేవైఎం స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆలె చిరంజీవి, మున్సిపల్ అధ్యక్షుడు ఊడుగు వెంకటేష్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, జనసేన మండల, పట్టణ అధ్యక్షుడు పర్నె శివారెడ్డి, తొర్పునూరి లింగస్వామి, నాయకులు దాసోజు భిక్షమాచారి, ఉబ్బు భిక్షపతి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, నారెడ్డి అంజిరెడ్డి, బాతరాజు తరుణ్, నల్ల అంజయ్య, రమనగోని దీపిక, పిల్ల బుచ్చయ్య, అంజమ్మ, కడారి అయిలయ్య, ఊదరి రంగయ్య, తదితరులు ఉన్నారు.

బీజేపీలో చేరిక

మర్రిగూడ : మండలంలోని కమ్మగూడ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ వార్డు మెంబర్ కొయ్య రాయుడు, రెడ్డిమాసు వినోద్‌తోపాటు పలువురు కార్యకర్తలు మునుగోడు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో శుక్రవారం చౌటుప్పల్ బీజేపీలో చేరారు. కార్యక్రమంలో చిన్నయ్య, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

నాంపల్లి : మునుగోడు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతోని గెలిపించాలని కోరుతూ బీజేవైఎం జిల్లా కోశాధికారి పానగంటి మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి సాంబశివ, కామిశెట్టి శ్రీనివాస్, శివ, తారక్, కాశయ్య, మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి



చండూరులో ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్

- జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ కర్ణన్

చండూరు: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ నెల 30న ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని నల్లగొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన చండూరులోని డాన్‌బోస్కో కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, అఖిలపక్ష నాయకుల సమక్షంలో ఈవీఎంలలో బ్యాలెట్ పేపర్లను పొందుపరిచే ప్రక్రియ (ఈవీఎంల కమిషనింగ్)ను పరిశీలించారు. మాక్ పోలింగ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడుకు 383 కంట్రోల్ యూనిట్లు, 1,153 బ్యాలెట్ యూనిట్లు, 429 వీవీ ప్యాట్లు సిద్ధంగా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.దామోదర్‌రావు, సహాయ ఎన్నికల అధికారి రవీందర్‌రెడ్డి, డీటీ దీపక్, సీఐ వెంకట్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



చండూరులో ఈవీఎంలను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్

మిర్యాలగూడ: అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలని నల్లగొండ జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో ఎన్నికల సామగ్రిని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడకు రిజర్వ్‌తో కలిపి 328 కంట్రోల్ యూనిట్లు, 658 బ్యాలెట్ యూనిట్లు, 368 వీవీ ప్యాట్ల చొప్పున సిద్ధం చేసినట్లు తెలిపారు. అధికారులంతా ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ఆయన వెంట రిటర్నింగ్ అధికారి చెన్నయ్య తదితరులు ఉన్నారు.

మద్యం దుకాణాల్లో నో స్టాక్ బోర్డులు

- బెల్టుషాపుల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు
- పట్టించుకోని ఎక్సైజ్, పోలీస్ అధికారులు



శాలిగౌరారంలోని ఓ మద్యం దుకాణం

శాలిగౌరారం : ఒకవైపు అసెంబ్లీ ఎన్నికలు.. మరోవైపు పెళ్లిళ్ల సీజన్.. వ్యాపారపరంగా మద్యం నిల్వలతో నిండుగా ఉండాల్సి వైన్స్ షాపులు స్టాక్ లేక వెలవెలబోతున్నాయి. ఈ నెలాఖరుతో లైసెన్స్ గడువు ముగుస్తుండడం, ఎన్నికలకు మూడు రోజుల ముందు వైన్స్ షాపుల మూసివేత ఉండడం మద్యం నిల్వలు లేకపోవడానికి ప్రధాన కారణమని చెప్పవచ్చు. వైన్స్‌షాపుల్లో నోస్టాక్ బోర్డులు చూసి మద్యం ప్రియులు అవాక్కవుతున్నారు. ఇదే అదునుగా భావించిన బెల్టుషాపుల నిర్వాహకులు ఇతర ప్రాంతాల నుంచి మద్యం తీసుకువచ్చి ఇష్టారాజ్యంగా అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తుండడంతో మద్యం ప్రియులు తమ జేబులు ఖాళీచేసుకుంటున్నారు. శాలిగౌరారం మండలంలో మొత్తం మూడు మద్యం దుకాణాలు ఉండగా ఆయా వైన్స్ షాపుల వద్ద వారం రోజులుగా నో స్టాక్ బోర్డులే దర్శనమిస్తున్నాయి. సిండికేట్‌గా ఉన్న వైన్స్ నిర్వాహకులు ఉన్న స్టాక్‌ను బెల్టుషాపులకు అధిక ధరలకు విక్రయించి తిరిగి స్టాక్ తీసుకురాకుండా కాలయాపన చేస్తూ వచ్చారు. ఇదేమిటని ఎవరైనా ప్రశ్నిస్తే వైన్స్‌షాపు నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారంటూ పలువురు మద్యం ప్రియులు వాపోతున్నారు.

పట్టించుకోని అధికార యంత్రాంగం

ఎన్నికల నియమావళి అమలులో భాగంగా బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు నిషేధించారు. అయినప్పటికీ బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదు. వారం రోజులుగా వైన్స్ షాపుల్లో మద్యం విక్రయాలు నిలిపివేయంతో బెల్టు షాపుల్లో మద్యం ధరలకు రెక్కలు వచ్చినట్లు మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ఎమ్మార్పీపై 25 శాతం అధిక ధరలతో బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

చిట్యాల : బీఆర్‌ఎస్ పాలనతోనే పేదల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా కొనసాగుతాయని నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో శుక్రవారం నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నకాపర్తి, వెంబాయి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

చిరుమర్తి గెలవాలని చెర్వుగట్టుకు పాదయాత్ర

చిట్యాల: చిరుమర్తి లింగయ్య ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుతూ చిట్యాల పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకులు చిట్యాలలోని శ్రీ కనకదుర్గ ఆలయం నుంచి చెర్వుగట్టు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు శుక్రవారం పాదయాత్ర చేశారు. పాదయాత్రకు బీఆర్‌ఎస్ నాయకుడు శేపూరి రవీందర్ జెండా ఊపి ప్రారంభించారు. సుంచు రవి, జిట్ట దశరథ, బందెల మల్లేశ, ఊదరి నవీన్, చేకూరి మహేష్, జిట్ట నాగరాజు, బొల్లగొరి పవన్, చేకూరి సురేష్, జోగు శ్రీకాంత్, చేకూరి జాని పాల్గొన్నారు.

డార్విన్ సిద్ధాంతమే కీలకం

మిర్యాలగూడ టౌన్ : మూఢ నమ్మకాలను విభేదించడంలో డార్విన్ సిద్ధాంతమే కీలకమని తెలంగాణ ఉద్యమనేత కస్తూరి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం తుంగపాడు ఆదర్శ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డార్విన్ జీవ పరిణామ దినోత్సవంలో భాగంగా నిర్వహించిన శాస్త్రీయ పరిజ్ఞానంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. జీవం పుట్టుక ఏ విధంగా ఆవిర్భవించిందో జీవన పరిణామాల సిద్ధం తెలియజేస్తుందన్నారు. కొంతమంది కొన్ని అభూత కల్పనలను సృష్టించి మూఢ విశ్వాసాలను పెంపొందిస్తుందని, మూఢ నమ్మకాలను నిర్మూలించడంలో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం కీలకంగా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా జేవీవీ నాయకులు కొండల్‌రెడ్డి మ్యాజిక్ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, పాఠశాల ఇన్‌చార్జ్ సృజనలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కస్తూరి ప్రభాకర్

'భూపాల్‌రెడ్డి ఓటమి ఖాయం'

కనగల్ : బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి ఓటమి ఖాయమని కాంగ్రెస్ పార్టీ కనగల్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జియడవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొరివి శంకర్, రామకృష్ణ, లింగయ్య, పర్సనబోయిన సైదులు, వెంకటేశం, అంజయ్య, దేవేందర్, పోలే విజయకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా 'ద్వాదశి' పూజలు



త్రిపురారం మండల కేంద్రంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు

త్రిపురారం : కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం ద్వాదశి పర్వదినాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి లోకేష్ శర్మ ఆధ్వర్యంలో ఉసిరి చెట్టుకు మంగళ హారతులతో మహిళలు ప్రత్యేక పూజా కార్యమాలు నిర్వహించారు. అనంతరం అనుముల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 మంది అయ్యప్ప, శివ, ఆంజనేయ స్వామి మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆలయంతోపాటు మండలంలోని పలు ఆలయల్లో కార్తీక మాసం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వమించారు. ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ పీబీ శ్రీనివాస్, ఎలయ్య స్వామి, సుధాకర్ రెడ్డి, చిలుముల శ్రీనివాస్, అనంత రెడ్డి, జానయ్య పలు గ్రామాల మహిళలు, భక్తులు, అయ్యప్ప మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు

పెద్దవూర : చదువుకు పేదరికం అడ్డుకాదని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివితే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చునని ఎస్‌ఐ అజ్మీరా రమేష్ అన్నారు. శుక్రవారం పెద్దవూర మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్‌ఎస్‌లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, జీవితంలో క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థి దశలో పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగాలకు ఇబ్బందిగా మారుతుందని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులు కనిపించినా, ఎవరైనా వేధింపులకు గురి చేసినా 100కు కాల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల హెచ్‌ఎం తరి రాము, ఉపాధ్యాయులు ఏ.శైలజ, రాంమోహన్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.